విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలి

వర్ని (రుద్రూర్), మార్చి 12 : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ ఇందూర్ జిల్లా కన్వీనర్ దర్శనం ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. వర్ని మండలకేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సంజయ్, విష్ణు తేజ, మహేశ్, వినోద్ పాల్గొన్నారు.

గిరిరాజ్ కళాశాలలో వర్క్‌షాప్

వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఖలీల్‌వాడి, మార్చి 12 : జిల్లాకేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో 'రిసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ప్రిపరేషన్' అంశంపై బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించగా.. గెస్ట్ స్పీకర్ రిసోర్స్‌పర్సన్‌గా డాక్టర్ జి.శ్రీనివాస్ వ్యవహరించారు. కార్యశాలలో పరిశోధనకు సంబంధించిన అన్ని అంశాలను రిసోర్స్‌పర్సన్ వివరించారు. కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి వినయ్‌కుమార్, సీవోఈ భరత్ రాజ్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గంగాధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారవేదిక

కంఠేశ్వర్, మార్చి 12 : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను గురువారం నిర్వహించనున్నట్లు టీజీ ఎన్‌పీడీసీఎల్ డీఈ శ్రీనివాస్‌రావు, ఏడీఈ టౌన్ -1 చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పవర్ హౌస్ కాంపౌండ్‌లోని డీ-1 సెక్షన్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ధర్మారం గురుకుల పాఠశాలలో ఆరోగ్య శిబిరం

డిచ్‌పల్లి, మార్చి 12 : ధర్మారం గురుకుల పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ సుశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జ్వరం, జలుబు, దురద తదితర వాటితో బాధపడుతున్న విద్యార్థులకు మందులు అందజేశారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎహెచ్‌పీ డాక్టర్ మానస, రాజేందర్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో కంటి వైద్యశిబిరం

సిరికొండ, మార్చి 12 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య (ఆర్‌బీఎస్‌కే) కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. 11 మందికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ రేవతి, ఏఎన్‌ఎం రమణ, ప్రిన్సిపాల్ గడ్డం రాజేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

జక్రాన్‌పల్లి, మార్చి 12 : మండలంలోని కొలిప్యాక్‌లో రజక సంఘం సభ్యులు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

మెండోరాలో మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు

బోధన్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

బోధన్ రూరల్/ ఎడపల్లి/ మెండోరా, మార్చి 12: పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచులు బుధవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో పలువురు సర్పంచులు, ఉపసర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులను చెల్లించకుండా ముందస్తు అరెస్టులు చేయడం దారుణమన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోధన్ మండలంలోని మాజీ సర్పంచులు సిర్ప సుదర్శన్, గంగాధర్, సుదర్శన్, తారాచంద్, ఎడపల్లి మండలంలో ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, కుర్నాపల్లికి చెందిన రవీందర్‌గౌడ్, మెండోరా మండలంలో ఎస్సై నారాయణ ఆధ్వర్యంలో పలువురు మాజీ సర్పంచులు, ఉపసర్పంచులను అరెస్టు చేశారు.

టీయూలో రైతులకు అవగాహన సదస్సు

మాట్లాడుతున్నవ ఈసీ యాదగిరిరావు, పాల్గొన్న శాస్త్రవేత్తలు, రైతులు

డిచ్‌పల్లి, మార్చి 12 : టీయూలో కేంద్రీయ ఔషధ, సుగంధ ద్రవ్య మొక్కల పరిశోధన కేంద్రం (సీ-మ్యాప్) -హైదరాబాద్ ఆధ్వర్యంలో ఔషధ, సుగంధ మొక్కలు, వాణిజ్య పంటల సాగుపై రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీయూ వీసీ ఆచార్య యాదగిరిరావు హాజరై మాట్లాడారు. దేశ ఆర్థిక వ్యవస్థ సుస్థిరతతో ముడుకెళ్లాలంటే వ్యవసాయ రంగంలో ఔషధ, సుగంధ ద్రవ్యాల పంటలను వాణిజ్య పంటలుగా అభివృద్ధి చేయాలన్నారు. డిచ్‌పల్లి మండలానికి చెందిన సుమారు 100 మంది రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకొని, నిమ్మ గడ్డి కాషాగడ్డి మొక్కలు తీసుకున్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ ఎంపీపీ

ఎమ్మెల్సీ కవితతో మాజీ ఎంపీపీ అనూష కుటుంబీకులు

సారంగాపూర్, మార్చి 12 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో రూరల్ మాజీ ఎంపీపీ బానోత్ అనూషా ప్రేమ్‌దాస్ తన కుటుంబీకులతో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రూరల్‌లో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితిపై ఎమ్మెల్సీ కవిత అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజలతో కలిసి ఉద్యమించాలని ఎమ్మెల్సీ వారికి సూచించారు.

నేడు జాగృతి ఆధ్వర్యంలో కవిత పుట్టినరోజు వేడుకలు

ఖలీల్‌వాడి, మార్చి 12 : భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా గురువారం భారత జాగృతి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జాగృతి నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు మానవతా సదన్‌లో పండ్లు, స్నాక్స్ పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 10.30 గంటలకు ఎమ్మెల్సీ కార్యాలయంలో కేక్ కట్ చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 11.30 గంటలకు నగరంలోని సారంగాపూర్ హైస్కూల్‌లో 300 మంది విద్యార్థులకు జాగృతి నాయకుడు రెహాన్ ఆధ్వర్యంలో పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

ప్యాడ్లు, పెన్నులు అందజేత

డిచ్‌పల్లి, మార్చి 12 : మండలంలోని మెంట్రాజ్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో సీనియర్ ఉపాధ్యాయుడు ఆడెపు సుదర్శన్ కోరిక మేరకు పీఏసీఎస్ చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి పదోతరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు బుధవారం పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ బోదునపు నవీన్, వీడీసీ సభ్యులు బైరి సాయిలు రేగుంట శ్రీనివాస్, గుర్రపు రాజేశ్వర్, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ నాయకులు బుధవారం అర్ధరాత్రి నిర్వహించారు. కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకుడు ఎంఏ రజాక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

- కోటగిరి, మార్చి 12

కొనసాగుతున్న నిరవధిక దీక్షలు

ధర్నాచౌక్ వద్ద నిరసనలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఖలీల్‌వాడి, మార్చి 12 : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన నిరవధిక దీక్షలు బుధవారం కూడా కొనసాగింది. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తున్నారని, అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటల మీద నిలబడకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంతో మాదిగలు తాడో పేడో తేల్చుకునే రోజు దగ్గర్లోనే ఉన్నదని, రేవంత్‌రెడ్డిని రాజకీయంగా బొందపెట్టేది మాదిగలే అని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు యమున, సత్తెక్క, నారాయణ, ప్రవీణ్, మహేశ్, రాంచందర్, నాగరాజు, ఎల్లయ్య, స్వప్న, కర్క సాయిలు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఆయుర్వేద వైద్యుడి దుర్మరణం

హన్మాండ్లు (ఫైల్)

వినాయక్‌నగర్, మార్చి 12 : నగరంలోని పూలాంగ్ సిగ్నల్ వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేటు ఆయుర్వేద వైద్యుడు దుర్మరణం చెందాడు. ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నందిపేట్ మండలం తల్వేద గ్రామానికి చెందిన జిడ్డం హన్మాండ్లు (54) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గోల్‌హనుమాన్ వద్ద వాసవి ఆయుర్వేదిక్ దవాఖానలో వైద్యవృత్తి నిర్వహిస్తున్నాడు. హన్మాండ్లు అతని వద్ద పని చేసే శేషత్వం శ్రీహరి కలిసి బైక్‌పై బుధవారం వినాయక్‌నగర్ నుంచి గోల్‌హనుమాన్ వైపు వస్తున్నారు. పూలాంగ్ చౌరస్తా వద్ద సిగ్నల్ పడడంతో బైక్‌ను టిప్పర్ పక్కన నిలిపారు. గ్రీన్‌సిగ్నల్ పడగానే టిప్పర్ డ్రైవర్ బైక్‌ను గమనించకుండా ఎడమవైపు తిప్పడంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడ్డారు. వీరిపై నుంచి టిప్పర్ వెళ్లడంతో తీవ్రగాయాలపాలయ్యారు. స్థానికులు వారిని దవాఖానకు తరలించగా.. హన్మాండ్లు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. శ్రీహరికి సైతం గాయాలయ్యాయని, శ్రీహరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పీఎంశ్రీ పథకంలో భాగంగా విద్యార్థుల టూర్

ఇందల్వాయి/ సారంగపూర్, మార్చి 12 : పీఎంశ్రీ స్కూల్ ఫీల్డ్ ట్రిప్‌లోభాగంగా ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ ఆరు నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు రుద్రూర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని బుధవారం సందర్శించారు. వ్యవసాయంలో వివిధ రకాల పద్ధతులు, నూతన వంగడాల రూపకల్పన, వాతావరణ నమోదు వివరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర వాటిని హెచ్ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులకు చూపించి, వివరించారు. రూరల్ మండలంలోని మల్లారం జడ్పీహెచ్ఎస్ 7, 8వ తరగతి విద్యార్థులు కామారెడ్డి జిల్లా అడ్లూరి ఎల్లారెడ్డి శివారులో ఉన్న దేవీ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ద్రాక్ష, సపోట, నిమ్మ చెట్ల పెంపకం, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం తదితర వాటిపై హెచ్ఎం రామ్మోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

రుద్రూర్ వ్యవసాయ కళాశాలలో ఎల్లారెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

- ఇద్దరు విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసు

ఖలీల్‌వాడి, మార్చి 12 : జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం రెండో సంవత్సరం విద్యార్థులకు బొటనీ, పొలిటికల్ సైన్స్, మ్యాథ్స్-2ఏ పరీక్ష నిర్వహించారు. జిల్లాలో పరీక్షలకు 17,064 మంది విద్యార్థులకు 16,587 మంది (97.2 శాతం) హాజరయ్యారని, మొత్తం 477 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. బోధన్‌లోని విజేత జూనియర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడగా చీఫ్ సూపరింటెండెంట్ పట్టుకుని కేసు నమోదు చేశారని వెల్లడించారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సందర్శన

కోటగిరి, మార్చి 12 : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా అస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీనివాస్‌ప్రసాద్ బుధవారం సందర్శించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వసతులు, సదుపాయాలను పరిశీలించి, కేంద్ర ప్రభుత్వానికి ఈనెల 15వ తేదీన నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. కోటగిరి సీహెచ్‌సీలోని సౌకర్యాల వివరాలను నమోదు చేసుకున్నారు. ఆయన వెంట డాక్టర్ సుప్రియ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

వేల్పూర్, మార్చి 12: ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయొద్దని కోరుతూ మాదిగలు నిరసన చేపడుతున్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు వేల్పూర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులు వాయిస్తూ ర్యాలీ తీశారు. అనంతరం అక్కడ దీక్షకు కూర్చున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శివరాజ్, కార్యదర్శి ప్రశాంత్, రాహుల్, భాస్కర్, సుమన్, వినోద్, బాబు, సుమన్, సుజిత్, కేతన్, చందు, బర్ల గంగాధర్, మోతి సంఘం మండల అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

నవీపేట, మార్చి 12: మండలంలోని మోకాన్‌పల్లికి చెందిన పుర్రె సాయికుమార్ అదృశ్యమైనట్లు ఎస్సై వినయ్ బుధవారం తెలిపారు. సాయికుమార్ ఈనెల 10న గ్రామంలో నిర్వహించిన సర్కస్ చూసేందుకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబీకులు వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతడి తల్లి రాజుబాయి పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

బాల్కొండ, మార్చి 12: ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రాజేశ్వర్ చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. బాల్కొండ భవిత కేంద్రంలో బుధవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. భవిత కేంద్రాల్లో చిన్నారులకు చేయిస్తున్న వ్యాయామాలతో వారి శారీర కదలికల్లో మార్పులు వస్తాయని తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ ఇందిర, ఐఈఆర్టీ రాజనర్సయ్య పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

ఆర్మూర్‌టౌన్, మార్చి12: పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించారు. కార్యక్రమానికి టీజీఎన్‌పీడీసీఎల్ సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ హాజరై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్

రెంజల్, మార్చి 12: మండలంలోని కందకుర్తి ఉర్దూ మీడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సైన్స్‌ఫేర్ ఆకట్టుకున్నది. విద్యార్థులు పలు అంశాలపై ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. ఉత్తమ ప్రదర్శనలకు హెచ్ఎం అబ్దుల్ కరీం బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా పీఎస్ హెచ్ఎం సయ్యద్ అత్తర్, జాకీర్ హైమద్, అమీనుల్లాఖాన్, ఇలియాస్ హైమద్, సరోజిని, లిఖిత వ్యవహరించారు.

17న అక్రమ ఇసుక డంపుల వేలం

ఏర్గట్ల, మార్చి 12: మండలంలోని తడ్‌పాకల్ గ్రామ శివారులో ఉన్న అక్రమ ఇసుక డంపులను ఈనెల 4వ తేదీన రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇసుక డంపులకు ఈనెల 17వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు రెవెన్యూ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తడ్‌పాకల్ గోదాం వద్ద నిర్వహించనున్న ఈ వేలంలో పాల్గొనే వారు రూ.ఐదు వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం 40 ట్రాక్టర్ల ఇసుక ఉన్నదని, ఒక్కో ట్రాక్టరు ఇసుక ప్రారంభ ధర రూ.1800గా నిర్ణయించినట్లు తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మోర్తాడ్, మార్చి12: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో రాజశ్రీనివాస్ అన్నారు. కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బుధవారం తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు.

గ్రంథాలయం తనిఖీ

సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి

బాల్కొండ, మార్చి 12: బాల్కొండ శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి బుధవారం తనిఖీ చేశారు. పాఠకులకు వసతులు, లైబ్రరీకి వచ్చే దినపత్రికలు, అందుబాటులో ఉన్న పుస్తకాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠకులు గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఆయనవెంట నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, సంజీవ్‌గౌడ్, షేక్ వాహబ్, యూసుఫ్, వడ్ల రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ మండల సమాఖ్యగా ముప్కాల్

జ్యోతిని సన్మానిస్తున్న అధికారులు

ముప్కాల్, మార్చి 12: ఉత్తమ మండల సమాఖ్యగా ముప్కాల్ ఎంపికైంది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును ముప్కాల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతికి డీఆర్డీవో సాయాగౌడ్, ఏపీడీ రవీందర్ అందజేశారు. ఉత్తమ సీసీగా అన్నపూర్ణ, వీవోఏగా అరుణను ఎంపిక చేసి సత్కరించారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఇతర కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ చూపినందుకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

నందిపేట్ జడ్పీహెచ్ఎస్‌కు పూర్వ విద్యార్థుల విరాళం

మాక్లూర్(నందిపేట్), మార్చి 12: నందిపేట్‌లో జడ్పీహెచ్ఎస్‌లో 1990-91లో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలకు తమవంతు సహకారం అందించారు. పూర్వ విద్యార్థులు కలిసి రూ.17,299 విలువ చేసే హెచ్‌పీ ప్రింట్, స్కానర్, జిరాక్స్ మిషన్లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు చిన్నారెడ్డి, సంతోష్, నాగరాజు, శ్రీనివాస్, సాయిభవానీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి వితరణ..

బోధన్ రూరల్, మార్చి 12: సాలూర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ భవానీ ఆదర్శ ఆధ్వర్యంలో బుధవారం సర్టిఫికెట్ ఫైళ్లు, పెన్నులు, స్కేల్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు పావులూరి వెంకటేశ్వర్‌రావు వారికి సామగ్రిని అందజేశారు. లయన్స్ ప్రతినిధి శ్రీనివాస్‌రావు, ఏంఈవో రాజీ మంజూష తదితరులు పాల్గొన్నారు.

ప్రింటర్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎంఈవో

బాల్కొండ, మార్చి 12: అంధత్వ నివారణ కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. బాల్కొండలోని మహాత్మా జ్యోతిబాపూలే విద్యార్థులు నేత్ర వైద్య నిపుణుడు గురురాజ్ పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. విద్యార్థులు నేత్రాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 68మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హైమావతి, ఆర్బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఏఎన్ఎం స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

రెంజల్, మార్చి 12: దూపల్లి జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం నిర్వహించిన ఫేర్‌వెల్ పార్టీ ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. ఎస్సెస్సీ విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు ఏర్పాటుచేసిన ఈ పార్టీలో విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి, మంచి మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటలక్ష్మి, వీడీసీ అధ్యక్షుడు బాబన్న, మాజీ ఎంపీటీసీ లింగన్నయాదవ్, సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో అధికారుల పాలంబాట

పాలంబాట నిర్వహిస్తున్న అధికారులు

బోధన్, మార్చి 12: విద్యుత్ శాఖ అధికారులు సాలూర శివారులో బుధవారం పాలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో నిజామాబాద్ డీఈ (టెక్నికల్) అల్జాపూర్ రమేశ్ మాట్లాడుతూ.. రైతులు మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఏడీఈ నగేశ్‌కుమార్, బోధన్ టౌన్-2 సెక్షన్ ఆఫీసర్ కళ్యాణ్, లైన్ ఇన్‌స్పెక్టర్ బాలకిషన్, లైన్‌మన్ శివరాజ్, అసిస్టెంట్ లైన్‌మెన్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిజిటల్ తరగతులు

మోర్తాడ్, మార్చి 12: కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం డిజిటల్ తరగతులు నిర్వహించినట్లు హెచ్ఎం గిరిధర్ తెలిపారు. తెలుగు, ఆంగ్లం, గణితం పాఠాలు కంప్యూటర్ ద్వారా బోధిస్తే విద్యార్థులు బాగా అర్థం చేసుకొని, చాలా కాలం గుర్తుంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మాసం శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ మండలానికి అదనంగా ఎస్సెస్సీ పరీక్షా కేంద్రం మంజూరు

రెంజల్, మార్చి 12: మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ కోసం మరో కేంద్రాన్ని పెంచుతూ డీఈవో అశోక్ ఉత్తర్వులు జారీ చేశారని ఎంఈవో కట్ట ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఇప్పటివరకు రెంజల్‌లోని మోడల్ స్కూల్, నీలా జడ్పీహెచ్ఎస్‌లో పరీక్షా కేంద్రాలు కొనసాగుతుండగా.. కొత్తగా రెంజల్ జడ్పీహెచ్ఎస్‌కు సెంటర్‌ను కేటాయించారని పేర్కొన్నారు. రెంజల్ జడ్పీహెచ్ఎస్‌లో వీరన్నగుట్ట, దూపల్లి, కునేపల్లి విద్యార్థులకు పరీక్షా రాసే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఈ సంవత్సరం మండలంలోని మూడు పరీక్షా కేం